

మా గట్టు మైసమ్మ జేజేలు 2

నేటి నుంచి జాతర ప్రారంభం

# అభ్యర్థుల కదలికలపై డేగ కన్ను

## ఎన్నికల ఖర్చుపై నిరంతర నిఘా

## ప్రవర్తనా నియమావళిపై సిబ్బందికి అవగాహన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఆర్‌ఓలకు, ఎఆర్‌ఓలకు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రెండవ సాదరణ మున్సిపల్ ఎన్నికల నిర్వాహణలో భాగంగా జిల్లాలోని మూడు మున్సిపాల్టీలు అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్‌ల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల సిబ్బందికి వివిధ అంశాలపై విధులు, బాధ్యతలు, ఎన్నికల ప్రరవ్తన నియామావళి విషయంపై అవగాహన కల్పించారు. నామినేషన్ల స్వీకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నామినేషన్ల పరిశీలన, పోటీ చేయనున్న అభ్యర్థులకు కేటాయించే సింబల్స్ అలాట్‌మెంట్, పోస్టల్ బ్యాలెట్స్, బ్యాలెట్ పేపర్ ఇచ్చేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కంటే ముందు పోలింగ్ సమయంలో, పోలింగ్ పూర్తి అయిన తరువాత చేయవలసిన పనులు జాగ్రత్తలను విశదీకరించారు. అభ్యర్థులు ఖర్చుల వివరాలు, అకౌంట్ నిర్వాహణ వివిధ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి సాంబశివరావు, ట్రైనింగ్, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి విజయకుమారి, మాస్టర్ ట్రైనర్స్ మురళీకృష్ణ, వేణు,కుమార్, వెంకటేశ్‌లు పాల్గొని శిక్షణ ఇచ్చారు. దీనిలో ఎన్నికలలో పాల్గొనే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

కందిపోయింది

# ఎకరానికి బస్తానే!



నాడు రద్దీగా ఉన్న తాండూరు మార్కెట్



బషీరాబాద్ మండలంలో కంది పంట దుస్థితి

## తాండూరు కందికి..ఎన్నడూ లేనంత కష్టకాలం



నేడు కంది కొనుగోళ్లు లేక వెలవెలబోయిన దృశ్యం

(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

**అంతర్జాతీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన తాండూరు కంది పరిస్థితి ఈసారి అధ్వానంగా తయారైంది. ఈ ప్రాంత పంటలపై విరుచుకుపడిన అతివృష్టి అమాంతంగా మింగేసింది. భారీ వర్షాలు కంది పంటనే ఎక్కువగా సర్వనాశనం చేశాయి. దశాబ్దాలుగా రైతన్నలు నమ్ముకున్న కంది పంటలో ఈసారి 20 శాతం కూడా చేతికి అందని దుస్థితి నెలకొంది.**

తాండూరు కందిపప్పునకు మంచి డిమాండ్ ఉంది. ఇక్కడి దిగుబడులు దక్షిణాదికే పరిమితం కాకుండా ఉత్తరాది రాష్ట్రాలకూ రవాణా అవుతాయి. కానీ ఈసారి కాలం కనికరించలేదు. డిమాండ్‌కు సరిపడా సరఫరా ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. కంది పప్పు ధరలు ఆకాశాన్నంటవచ్చని భావిస్తున్నారు. ఎన్నడూ లేనంతగా నష్టపోయిన కంది రైతును ఆదుకునేందుకు ప్రభుత్వాలు ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం గమనార్హం. పంట నష్టంపై అధికారులు పంపించిన నివేదికలు గురించి ఎవ్వరూ నోరు విప్పడం లేదంటే అధికార, విపక్ష నేతల పనితీరుకు అద్దం పడుతోందని రైతు సంఘాల నుంచి విమర్శలు వస్తున్నాయి.

### 35 ఏళ్లుగా ఎర్ర కందుల పంట

బంగినపల్లి మామిడి, కోనసీమ కొబ్బరికి ఎంత గుర్తింపు ఉందో తాండూరు కందికీ ఇటీవల భౌగోళిక గుర్తింపు లభించింది. సుమారు అరవై ఏళ్లుగా తాండూరు, యాలాల, బషీరాబాద్, కొడంగల్, దౌల్తాబాద్, మద్దూరు, కర్ణాటక రాష్ట్రంలోని సేడెం, చిత్తాపూర్, యాద్గిర్, గుర్మిట్‌కాల్ తదితర ప్రాంతాల రైతులు కంది పంటపైనే జీవనాధారం చేస్తున్నారు. ఇక్కడి పర్యావరణ సమతుల్యత, సారవంతమైన నల్లరేగడి భూముల వల్ల కంది పంట దిగుబడులు అధికంగా ఉంటాయి. కేవలం వర్షాధారితంగానే కంది పంట పండిస్తున్నారు. గతంలో తెల్ల కందులు పండించేవారు. గత 35 ఏళ్లుగా ఎర్ర కందుల పంట సాగుచేస్తున్నారు. వీటికి మార్కెట్లో మంచి డిమాండ్ లభిస్తోంది. వికారాబాద్, చేవెళ్ల, పరిగి ప్రాంతంలో కూడా కంది పండిస్తున్నా తాండూరు ప్రాంత పంట నాణ్యమైనదని ప్రసిద్ధిగాంచింది. తాండూరు పరిసరాల్లోనే కాకుండా కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో కూడా అధికంగా పండిస్తున్నారు. పరిసరాల రైతులు దూర ప్రాంత మార్కెట్లకు వెళ్లకుండా తాండూరుకే తరలిస్తుంటారు. అందుకే తాండూరు కందులుగా పిలుస్తుంటారు.

### ఏటా 5లక్షల క్వింటాళ్ల దిగుబడి

ఈ పరిసర ప్రాంతంలో ప్రతియేటా 30 వేల హెక్టార్లలో కంది పంట సాగు అవుతోంది. వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు కందుల దిగుబడి వస్తుంది. ప్రతియేటా 5 లక్షల క్వింటాళ్ల వరకు దిగుబడులు సాధిస్తున్నారు. కంది ఉత్పత్తులు గణనీయంగా పెరగడం వల్ల తాండూరు మార్కెట్ యార్డుతో పాటు బషీరాబాద్, కోటపల్లి, కొడంగల్, కోస్గి మార్కెట్లను ఏర్పాటు చేశారు. తాండూరు మార్కెట్ యార్డులో మాత్రం ఆదివారం, అమావాస్య, పండుగలు మినహా ఎప్పుడూ పంటల క్రయవిక్రయాలు ఉంటాయి. దిగుబడులు మరీ అధికంగా ఉంటే కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నాఫెడ్ కేటాయింపుల ఆధారంగా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంటారు. కమిషన్ ఏజెంట్లతో పాటు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయిస్తుంటారు.

### ఈఏడాది రేగడి భూముల్లో తీవ్ర నష్టం

కానీ ఈసారి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. జూన్ నుంచి అక్టోబరు చివరి వారం వరకు ఏకధాటింగా భారీ వర్షాలు కురియడంతో అన్ని పంటలకూ నష్టం వాటిల్లింది. విత్తనాలు వేసుకున్న ఆరు నెలలకు చేతికి వచ్చే కంది పంటపై తీవ్ర ప్రభావం చూపెట్టింది. ఆరంభం నుంచే పంటలు దెబ్బతిన్నాయి. పొలాల్లో నీటి నిల్వల వల్ల మొక్కల ఎదుగుదల లేకపోవడం, పూత రాలిపోవడం, కాత పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండిపోయింది. చెలక నేలల్లో కాస్త ఫర్వాలేదనిపించినా రేగడి భూముల్లో మాత్రం పంటలు తీవ్రంగా నష్టపోయాయి. తాండూరు పరిసరాలలో వేసుకున్న 30 వేల హెక్టార్లలో కనీసం 50 వేల క్వింటాళ్లు కూడా చేతికి వస్తాయో రావోనని రైతులు వాపోతున్నారు. డిసెంబరు నుంచి పంటలు చేతికి వస్తుంటాయి. మార్చి నెలాఖరుకల్లా మార్కెట్లో విక్రయిస్తుంటారు. ఇప్పటి వరకు తాండూరు మార్కెట్‌యార్డుకు 20 వేల క్వింటాళ్లు మాత్రమే వచ్చాయని అధికారులు తెలిపారు. మరో రెండు నెలల్లో మరో 20 నుంచి 25 వేల క్వింటాళ్ల వరకు మాత్రమే రావచ్చని అంచనా వేస్తున్నారు. కోస్గి, కొడంగల్, బషీరాబాద్ మార్కెట్లకూ సరకు పెద్దగా రావడం లేదని తెలిసింది.

### పడిపోయిన క్రయ విక్రయాలు

ప్రతియేటా కందుల ద్వారా భారీగా లావాదేవీలు జరిగేవి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం కొన్ని బస్తాలు ఖరీదు చేసే కమీషన్ ఏజెంట్లు మిగిలిన బస్తాలను తక్కువ ధరలకే నిర్ణయిస్తున్నారు. జాతీయ మార్కెట్ల విధానం (ఆన్‌లైన్) ద్వారా టెండర్లు వేస్తున్నా వ్యాపారులు ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోందని తెలుస్తోంది. గడచిన ఐదారేండ్లుగా యేటా 200 కోట్ల నుంచి 300 కోట్ల రూపాయల కందుల టర్నోవర్ జరుగుతోంది. వాటి ద్వారా మార్కెట్ కమిటీలకూ దండిగా ఆదాయం సమకూరుతోంది. మార్కెట్ ఫీజు కింద వ్యాపారుల నుంచి ఒకశాతం వసూలు చేస్తున్నారు. అలా ప్రతియేటా ఒక్క కంది పంట ద్వారానే రూ.3 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతోంది.

కందుల క్రయవిక్రయాలు గణనీయంగా తగ్గిపోవడంతో ఈసారి మార్కెట్ యార్డులు వెలవెలబోతున్నాయి. తాండూరు మార్కెట్ కళావిహీనంగా మారింది. ఇప్పటి వరకు 20 వేల క్వింటాళ్లనే కొనుగోలు చేశారు. మార్కెట్ ఫీజు కూడా తగ్గిపోతోంది. రైతులకూ అనుకున్న విధంగా లాభాలు చేకూరడం లేదు. గతంలో ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్లు దిగుబడి సాధించిన రైతులకు ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. చాలా మంది రైతులకు బస్తా కూడా పండలేదు. కొంతమంది రైతులు నష్టపోయిన కందిపంటలను దున్నేసి రబీ జొన్న పంటలు వేసుకున్నారు. 70 శాతం మిగతా 2లో

- 20 శాతం కూడా చేతికి అందని దిగుబడి
- చావుదెబ్బతీసిన అతివృష్టి పరిస్థితులు
- సీజన్ ఆరంభం నుంచే తిరోగమనం
- తాండూరు పరిసరాల్లో 30 వేల హెక్టార్లలో సాగు
- గతంలో ఎకరాకు 6 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి
- ఈ ఏడాది ఎక్కువ భాగం భూముల్లో బస్తా కూడా దక్కని వైనం
- 70 శాతం పంటలు నష్టపోయినట్లు అంచనా
- దెబ్బతిన్న పంటలను దున్నేసి రబీ జొన్న సాగు
- కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రూ.8 వేలు
- ప్రైవేటు మార్కెట్లో రూ.7 వేలకే పరిమితం
- ఏటా తాండూరు మార్కెట్‌లో రూ.300 కోట్ల టర్నోవర్
- మార్కెట్ కమిటీలకు ఒక్క కంది ద్వారానే రూ.3 కోట్లకు పైగా ఆదాయం
- ఈ ఏడాది ఇప్పటి వరకూ 20 వేల క్వింటాళ్లు మాత్రమే..
- మరో 25 వేల క్వింటాళ్లు రావచ్చని అంచనా
- రైతులను ఆదుకునేందుకు స్పందించని ప్రభుత్వాలు
- పంట నష్టం నివేదికలపై నోరు విప్పని అధికార, విపక్ష నేతలు
- రూ.12 వేలు నుంచి రూ.16 వేలకు పెరిగిన కందిపప్పు ధర



# ప్రతి రోజు టార్గెట్ పెట్టుకోండి

## పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయండి

## కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశం

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** జిల్లాలో ఇప్పటికే మంజూరై వివిధ దశల్లో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనుల ు వేగవంతంగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరె న్సు హాలు నుండి మండలాల ఎంపీడీఓ లతో వీడియో కాన్ఫరె న్సు ద్వార సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతి భవనం, అంగన్‌వాడి భవనాలు, గ్రామ సంఘం భవనాలు, మండల సమాఖ్య భవనాలు, గో... మిగతా 2లో



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి స్నేహామెహ్రా

# దూకుడు పెంచితేనే..

## నేరస్తుల్లో భయం వస్తుంది

## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు

## ఎస్పీ స్నేహామెహ్రా దిశానిర్దేశం

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దని జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన పెండింగ్ కేసుల ు త్వరితగతిన పరిష్కరించాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని అధికారుల ను ఆదేశించారు. హత్యలు, దొంగతనాలు వంటి తీవ్రమైన నేరాల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని పక్కా ఆధారాలతో కోర్టులో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని స్పష్టం చేశారు. మిగతా 2లో

## మహిళకు నిజమైన ఆభరణం విద్య

అడ్డంకులు ధైర్యంగా అధిగమించి విజేతలుగా నిలవాలి

జాతీయ బాలికల దినోత్సవంలో ఎస్పీ హితవు 2

## శంషాబాద్‌లో అడవి దొంగల

# ఆటకట్టు

## ఎయిర్‌పోర్ట్ కాలనీలో అటవీ భూముల కబ్జాకు యత్నం

**జెసిబిలతో చదును చేస్తుండగా ఫారెస్ట్ అధికారుల అడ్డుకట్ట**

**తాజుద్దీన్‌తో పాటు మరికొందరిపై కేసులు నమోదు**

**కబ్జాకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవు - డిఎఫ్‌వో వెంకటయ్య**

**రంగారెడ్డి అర్బన్, జనవరి 24 (ప్రభాతవార్త):** అటవీ భూములపై కన్నేసిన కేటుగాళ్ల ఆటకట్టించారు అధికారులు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీ పరిధిలోని అటవీ భూముల కబ్జాకు సంబంధించిన వివరాలను ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వెంకటయ్య శనివారం శంషాబాద్ ఫారెస్ట్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వీరేశంతో కలిసి వెల్లడించారు. శంషాబాద్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఎయిర్‌పోర్ట్ కాలనీ సమీపంలో డోమ్ వీర్ అనే రిజర్వ్ ఫారెస్ట్ ఉంది. సర్వే నంబర్ 626/2లో మొత్తం 176 ఎకరాల విస్తీర్ణం ఉండగా, అందులో 166 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తిస్తూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పశువుల మేత కోసం 9.05 ఎకరాలను విడిచిపెట్టినప్పటికీ, ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేదన్నారు. ఈ ఖాళీ భూమిపై ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ కబ్జాదారులు కన్నేసి అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. శుక్రవారం కొందరు వ్యక్తులు జేసీబీలతో రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చదును చేస్తుండగా ఫారెస్ట్ అధికారులు గుర్తించి వెంటనే అక్కడికి చేరుకుని పనులను నిలిపివేశారని చెప్పారు. అనంతరం రెవెన్యూ అధికారులు, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్‌లను కలిసి అటవీ శాఖ రికార్డులు చూపించి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అటవీ భూమి కబ్జాకు యత్నించిన తాజుద్దీన్‌తో పాటు మరికొందరిపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో అటవీ శాఖ భూములను ఎవరైనా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎఫ్‌వో వెంకటయ్య స్పష్టం చేశారు. ప్రస్తుతం మిగిలి ఉన్న 9.05 ఎకరాల భూమికి రెవెన్యూ అధికారుల సమన్వయంతో త్వరలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.



అటవీ భూముల కబ్జా ఉదంతాన్ని వివరిస్తున్న డిఎఫ్‌వో వెంకటయ్య



## రేగొండి శివారులో

# మహిళ హత్య

## గొంతు కోసి ముళ్ల పొదల్లో పడేసిన దుండగులు

**పెద్దెముల్, జనవరి 24, ప్రభాతవార్త :** మహిళ హత్యకు గురైన సంఘటన పెద్దెముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి తాండూరు సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దెముల్ మండలంలోని రేగొండి గ్రామ శివారులో ఒక మహిళ(45)ను గుర్తు తెలియని దుండగులు గొంతు కోసి హత్య చేసి ముళ్ల పొదల్లో పడేశారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించగా, శవం పక్కనే ఆధార్ కార్డు, టిఫిన్ బాక్సులు లభించాయి. మృతురాలు ఆధార్ కార్డు వివరాలను పరిశీలించగా, మృతురాలు యాలాల్ మండలం పగిద్యాల గ్రామానికి చెందిన లొంకల బందెమ్మ(45) గుర్తించడం జరిగిందని సీఐ తెలిపారు. ఈ విషయాన్ని మృతురాలు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో, కుటుంబ సభ్యులు వచ్చి మృతురాలు బందెమ్మగా గుర్తించారు. ఈ విషయమై క్లూస్ టీం, పోలీస్ జాగిలాలను రప్పించి ఆధారాలు సేకరించినట్లు సీఐ తెలిపారు. త్వరలోనే నింధితులను పట్టుకుంటామని సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మృతురాలు కూతురు భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు పెద్దెముల్ ఎస్ఐ శంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంకితభావంతో సమాజసేవకు రండి

## యువతకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రతి ఏడాది జాబ్ క్యాలండర్‌ను భారత ప్రభుత్వం విడుదల చేస్తుందని, నిరుద్యోగ యువత కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సూచించారు. విశ్వగురు స్థానంలో భారతదేశాన్ని నిలపాలన్నదే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యమని ఆయన అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని హకీంపేట్‌లోని నేషనల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ అకాడమీ (నిసా)లో ఆ అథారిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంను జ్యోతి ప్రజల్వన చేసి, రోజ్‌గార్ జాబ్‌మేళా కింద నియమితులైన యువతకు నియామక పత్రాలను నిసా డైరక్టర్ డిపి పరిహార్, డిప్యూటీ డైరక్టర్ మిగతా 2లో



నిరుద్యోగ యువతకు నియామకపత్రాన్ని అందజేస్తున్న బండి సంజయ్‌కుమార్



కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జనవరి 24, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గంలో గత రెండేళ్ల తన పాలనలో ప్రజలను ఎంతో ఇష్టంగా చూసుకున్నాను.. అవినీతి అక్రమాలకు పాల్పడలేదు. ఎవరి వద్ద డబ్బులు వసూళ్లు చేయలేదు.. మున్సిపాలిటీ అడ్డం పెట్టుకొని సామాన్యుల ఇండ్లు కూల్చలేదు. శత్రువు కైనా సరే సహాయం చేశాను. ఇది కాంగ్రెస్ పద్ధతి.. ఈనాడు పద్ధతి తప్పిన పనులు చేయలేదు గత పాలకుల మాదిరిగా ఎవరిని దోచుకోలేదు.. రాబోయే

# ధర్మాన్ని గెలిపించండి

## మున్సిపల్ ఎన్నికల సమావేశంలో ఎమ్మెల్యే శంకర్

మున్సిపల్ ఎన్నికల్లో మంచికి ఓటెయ్యండి ధర్మాన్ని గెలిపించండి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పట్టణ ప్రజలను కోరారు. శనివారం షాద్ నగర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో పురవీధుల గుండా తిరుగుతూ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ తనకు సహకరించిన వారికి అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. ర్యాలీ అనంతరం ఆయన ఈడెన్ ప్లాజాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత పదివేల పాలనకు తన రెండేళ్ల పాలనకు వ్యత్యాసం ఏమిటో ప్రజలే గ్రహిస్తున్నారని అన్నారు. అందరి కొట్లాటనే మిగతా 2లో

## నేడు జెపి దర్గాకు మంత్రి అజహారుద్దీన్ రాక

**షాద్‌నగర్, జనవరి 24, ప్రభాతవార్త :** హజరత్ జహంగీర్ పీర్ దర్గా క్షేత్రానికి ప్రభుత్వ సంస్థలు మరియు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్ ఆదివారం వస్తున్నట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం మధ్యా హ్నం ఒంటిగంటకు దర్గాలో పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ నేత రామ్మోహన్ రెడ్డి న్యాజ్ సందర్భంగా మహమ్మద్ అజారుద్దీన్ దర్గా షరీఫ్‌కు వస్తున్నట్లు తెలిపారు. మంత్రి అజారుద్దీన్ మొదటి సారిగా నియోజకవర్గానికి రాబోతున్నారని ముఖ్య నాయకులు హాజరుకావాలని తెలిపారు.


అజహారుద్దీన్

## మెడిసిటి హాస్పటల్ సిఐటియు యూనియన్ నూతన కమిటీ

**మేడ్చల్, జనవరి 24, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్‌లో గల మెడిసిటి హాస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రెటరీ


యూనియన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న అశోక్

అంతర్గత ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల ప్రెసిడెంట్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా కొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన నూతన కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుధాకర్ రావు, ఉపాధ్యక్షులుగా భిక్షపతి, పరుశురాం, మీటీయా, జాయింట్ సెక్రెటరీలుగా బానియా, మురళీ, ట్రెజరర్‌గా రామచందర్, నర్సింగ్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా రమేష్, పోచయ్య, వెంకటేష్, సాయిబాబు, భాగ్య, సభ్యులుగా రమేష్, రాజు, వెంకటేష్, లావణ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఎన్నికల నిర్వాహకులుగా రాజు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**తాండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** తాండూరు పట్టణం చెనిగెష్‌పూర్ రోడ్డు మార్గంలో ఐదు మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ఎస్ఐ అంబార్య తెలిపారు. శుక్రవారం రాత్రి సుమారు 11-45గంటల ప్రాంతంలో పట్టణంలోని చెనిగెష్‌పూర్ రోడ్డు మార్గంలోని మధుర్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో ఐదు మంది ప్రభుత్వం నిషేధించబడిన మూడు ముక్కలాట డబ్బులు పెట్టి ఆడుతున్నారని సమాచారం రావడంతో.. వెంటనే అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. పేకాట ఆడుతున్న ఎండి అమీర్, ఎండి ఇమ్రాన్, ఎండి సద్దాం, అబ్దుల్ మెహారాజ్, ఎండి జమీర్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి పేకాట ముక్కలతో పాటు, నగదు, సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు


పోలీసులు అదుపులోకి తీసుకున్న పేకాట రాయుళ్లు.

## ఇద్దరు గంజాయి విక్రేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తాండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ అంబార్య తెలిపారు. శనివారం మధ్యాహ్నం ప్రాంతంలో పట్టణంలోని చెనిగెష్‌పూర్ రోడ్డు మార్గంలోని మధుర్ గ్యాస్ ఏజెన్సీ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు సమా చారం రావడంతో వెంటనే అక్కడికి వెళ్లి ఇద్దరు వ్యక్తులు ఎండి ఫయాజ్, అబ్దుల్ ఖాన్ రఫీక్‌లను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వారి వద్ద నుండి ఒక కేజీ 8గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.


గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు

## కురుమిద్ద ఉన్నత పాఠశాలలో మాక్ ఎన్నికలు

**యాచారం, జనవరి 24, ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడ సామాజిక స్పృహ చాలా అవసరమని కురుమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని కొరిమిద్ద ఉన్నత పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రజాస్వామ్యం, ఎన్నికల గురించి అవగాహన కలిగించడానికి ఉపయోగపడతాయని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన మాదిరి ఎన్నికల అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఓటు వేసే ప్రక్రియ గురించి తెలుసుకోవడానికి మాదిరి ఎన్నికల అవసరం ఉందని వారు అన్నారు. విద్యార్థులు వరుసలో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకోవడం వలన వారిలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు. ఓటు యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవడం వలన భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా తయారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, రాణి, శ్రీనివాస్, అశోక్, వీరమణి తదితరులు పాల్గొన్నారు.



బస్సు సౌకర్యం కల్పించాలి

## మహేశ్వరం నుండి షాబాద్ వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలి

**షాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటా రెడ్డి అన్నారు.



శనివారం తెలంగాణ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుధా ప్రమిదలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం నుండి ఆయా గ్రామాల ద్వారా షాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించి, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవగా సానుకూలంగా స్పందించారని, ఆయన సూచన మేరకు రీజనల్ మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశామన్నారు.

## ప్రతి రోజూ టార్గెట్ పెట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కాంపౌండ్ వాల్స్, వర్క్ షేడ్స్ నిర్మాణ ప నులు ఇప్పటికే ప్రారంభించి పూర్తి కాని ప నుల ు సత్వరమే పూర్తి చేసి ఎఫ్ టిఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. పనులు మంజూరై నిర్మాణ ప నుల ు ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యతతో పూర్తి చేసి పురోగతి లోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ ప నుల ు వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాల ు పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సంఘం స్తాయిలో స్వయం సహాయక సంఘాల ద్వార వసూలైన డబ్బుల ు దుర్వినియోగానికి పాల్పడిన గ్రామ సంఘ సహాయకులు, గ్రామ సంఘం పాలకవర్గం, సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీడియో కాన్ఫరె న్సులో అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, అడిషనల్ డీఆర్‌డీఓ నర్సిములు, ఎంపీడీఓ లు, ఏఈ లు, ఏపీఎం లు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీగట్టుమైసమ్మ జాతర..ఏర్పాట్లు పూర్తి

-ప్రముఖుల రాక..గట్టి పోలీసు బందోబస్తు

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ప్రజలు తమ ఇంటి ఇలవేల్పుగా కొలిచే శ్రీగట్టుమైసమ్మ జాతర ఆదివారం జరుగనుంది. అమ్మవారి పండుగను ఘనంగా జరిపించేందుకు దేవాదాయ, జిహెచ్‌ఎంసి అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే ఆదివారం ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రజలు ఉదయమే గుట్ట పరిసర ప్రాంతాలలో గుడారాలు వేసుకొని బోనాలు సమర్పించి పండుగ జరుపుకుంటారు. అమ్మవారికి డప్పుశబ్దాలు, పోతరాజుల నృత్యాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. ఆదివారం ఆలయ ముందు వేసిన ప్రత్యేక స్థలంలో మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీగట్టుమైసమ్మ, శ్రీమహాంకాళీ, శ్రీకరకాళమ్మ వార్లకు అలంకరణ, అభిషేకం, బోనాల ఉత్స వం జరుగనుంది. దేవస్థానం ఈఓ లగడపాటి భాగ్యలక్ష్మి, ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటి కమిషనర్ అల్లూరి వాణి, మాజీ మున్సిపల్ చైర్‌పర్స న్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌ల ఆధ్వర్యంలో జాతరకు తగిన ఏర్పాట్లను చేశారు. దేవస్థానం ట్రస్టుబోర్డు పదవీకాలం ముగియడంతో దేవాదాయశాఖ అధికారులే జారతను నిర్వహిస్తున్నారు. ఆలయ మెట్ల దారిని, ప్రవేశద్వారాలను రంగులు వేసి తోరణాలు, పూలు, విద్యుత్‌లైట్లతో అలంకరించారు. బైపాస్‌రహదారి ప్రక్కనున్న నిషిజ వెంచర్ ఆవరణలో వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించారు. భక్తులు ఇబ్బంది లేకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు వీలుగా క్యూలైనులో రెండువైపులా కర్రలు ఏర్పాటు చేశారు. కొబ్బరికాయ, బోనం, కోళ్లు, మేకలను అమ్మవారికి సమర్పించే భక్తులకు నిర్ణిత ధరలతో టికెట్లు ఇవ్వనున్నారు. మున్సిపల్ సిబ్బంది ద్వారా ట్యాంకుల్లో మంచినీరు, పారిశుద్య పనులు చేసి, వీధిదీపాలు ఏర్పాటు చేశారు. జాతర సజావుగా ముగిసేలా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు సహరించాలని ఈఓ భాగ్యలక్ష్మి


గట్టుమైసమ్మ అమ్మవారు

కోరారు. గుట్ట పరిసరాల్లో జాతరలో తినుబండారాలు, పిల్లల ఆట వస్తువుల దుకాణాలు పెద్ద సంఖ్యలో వెలుస్తున్నాయి.

**...జాతరకు భారీ పోలీసు బందోబస్తు...**

జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉప్పల్ డిసిపి సురేశ్‌కుమార్ పర్యవేక్షణలో ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు ప్రముఖులు ఆదివారం మధ్యాహ్నం దేవాలయానికి రానుండటంతో తగిన బందోబస్తు కల్పిస్తున్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ఘట్‌కేసర్ ట్రాఫిక్ విభాగం పోలీసులు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నారు. గుట్ట పరిసరాల్లో పలు చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసి జాతరను పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తుకు మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఉప్పల్ జోన్ లోని పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, దాదాపు వంద మంది పోలీసు సిబ్బందితో పాటు షీటీమ్స్ ప్రత్యేక బృందాలను వినియోగిస్తున్నారు.

## బుల్లెట్ బైక్ దొంగల అరెస్టు


రూ. 50 లక్షల సొత్తు స్వాధీనం ,55 కేసుల్లో నిందితులు

**మేడ్చల్, జనవరి 24, ప్రభాతవార్త :** అంతరాష్ట్ర బుల్లెట్ బైక్ దొంగలను మేడ్చల్ పోలీసులు అరెస్టుచేసి వారి వద్ద రూ. 50 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏసిపి శంకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం మేడ్చల్‌కు చెందిన సింగపూర్ అశోక్ (40), కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా మన్వి ప్రాంతానికి చెందిన మహమ్మద్ అఖిల్ అలియాస్ సల్మాన్ (26)లు రాయచూర్ జైలులో ఉన్నసమయంలో పరిచయం ఏర్పరుచుకున్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇద్దరు కలిసి బైక్ దొంగతనాలకు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో బుల్లెట్ బైక్ హ్యాండిల్ ల్యాక్ విరగ్గొట్టడం, వైర్లను కలిపి బైక్‌లను స్టార్ట్ చేయడాన్ని సల్మాన్ అశోక్‌కు నేర్పించాడు. దొంగిలించిన బైక్‌లను రాయుడు గౌడ్, రవి అనే వ్యక్తుల సహాయంతో కర్ణాటక రాష్ట్రంలో విక్రయించి వచ్చిన డబ్బులతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. కాగా శనివారం మేడ్చల్ డిఐ కిరణ్ నేతృత్వంలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా స్థానిక కెల్ఆర్ వెంచర్ సమీపంలో అనుమానస్పదంగా బుల్లెట్ బైక్ నడుపుతున్న అశోక్‌ను అదుపులోకి తీసుకున్నారు, అనంతరం అతనిని తమదైన శైలిలో పోలీసులు విచారించగా అతను బైక్ దొంగించినట్లు ఒప్పుకున్నాడు. అతని సమాచరం మేరకు సల్మాన్‌ను అదుపులోకి తీసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద సుమారు రూ. 50 లక్షల విలువ చేసే 12 రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైకులు, 5 పల్సర్ బైకులు, ఒక వెండి కుంకుమ బరిణి, వైరు కట్టర్, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో కీలక పాత్ర పోషించిన రాయుడు గౌడ్, రవి పరారీలో ఉన్నారు. వీరు మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధితో పాటు దుండిగల్, అల్వాల్, పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సుమారు 55 కేసుల్లో నిందితులుగా ఉన్నారు.

## మహిళలకు నిజమైన ఆభరణం విద్య

అడ్డంకులు ధైర్యంగా అధిగమించి విజేతలుగా నిలవాలి
జాతీయ బాలికల దినోత్సవంలో ఎస్పి హితవు

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త ః** మహిళకు నిజమైన ఆభరణం విద్యయేనని, విద్యతోనే సమాజంలో గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్స వాన్ని పురస్కరించుకుని వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగాడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభ ను చాటుతూ ముందంజలో ఉన్నారని, ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాల ు అధిరోహించాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది ఆడవారు ధరించే అత్యంత శక్తివంతమైన ఆభరణం, ఆయుధమని అన్నారు. అది మీ భవిష్యత్తు ను మార్చడమే కాకుండా సమాజంలో మీకు గౌరవప్రదమైన స్థానాన్ని కల్పిస్తుందని ఆమె తెలిపారు. ప్రతి బాలిక తనకు తా ను ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఎదురయ్యే అడ్డంకుల ు ధైర్యంగా అధిగమిస్తూ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. బాలికలు తమపై తాము నమ్మకం పెంచుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగాలని సూచించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడి మౌనంగా ఉండటం నేరస్తులకు మరింత ధైర్యాన్ని ఇస్తుందని, ప్రతి బాలిక తన గళాన్ని విప్పి ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ బాలికలు, మహిళల భద్రత కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. ఎలాంటి ఆపదలో ఉన్నా లేదా వేధింపులకు గురైన సందర్భాల్లో సంకోచించకుండా వెంటనే 100 డయల్ చేయాలని, షీ టీమ్ వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థి నులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాల ు పంచుకోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ అధికారులు, కళాజాత బృందం వారు తమ ఆటపాటలు, ప్రదర్శనల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళా భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల ను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై విద్యార్థి నులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ సరోజా, పాఠశాల

## యువతలో సేవాభావం అవసరం

-ఘనంగా డిపిఎస్ వార్షికోత్సవం..అలరించిన నృత్యాలు

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** యువతలో బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, సేవాభావం అవసరమని ఇసిహెచ్ఎస్ సంచాలకులు కల్నల్ శశిభూషణ్‌సింగ్‌చిబ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో శనివారం రాత్రి జరిగిన డిల్లీ పబ్లిక్ స్కూల్ 7వ వార్షికోత్స వంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. 'డిస్కవరీ ఆఫ్ ఇండియా-వసుదైవ కుటుంబం' అనే పేరుతో థీమ్ వార్షికోత్స వ వేడుకను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిధి ఈసీహెచ్ఎస్ సంచాలకులు కల్నల్ శశిభూషణ్‌సింగ్‌చిబ్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించగా ప్రిన్సిపాల్ నీతుగుప్తా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యాప్రమాణాలు, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిపై వివరించారు. శ్రీనిధి యూనివర్సిటీ ప్రొ ఛాన్స లర్ డాక్టర్ పి.నర్సింహ్మారెడ్డి గౌరవ అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆధునిక విద్యలో నైపుణ్యాల ప్రాధాన్యతను తెలియజేసి విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్స హించాలని సూచించారు.


సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

కోరారు. వికసిత భారత్-2047లక్ష్యంతో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఆ లక్ష్యసాధనలో కొత్త ఉద్యోగులు నిరంతర భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగమే సాధించాలనే దృక్పథంతో కాకుండ ఉపాధి సృష్టికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పంతో రోజ్‌గార్ మేళా ఈ దృక్పథాన్ని కార్యరూపంలోకి తీసుకరావటం ముఖ్యకార్యక్రమంగా నిలుస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 45ప్రాంతాల్లో 61వేల మంది కొత్తగా నియమితులైన ఉద్యోగులకు నియామకపత్రాలు అందించే ఉద్దేశ్యంతో 18వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. హైదరాబాద్‌లోని (హకీంపేట్) ఎన్ఐఎస్ఏలో 238మంది అభ్యర్థులు నియామకపత్రాలు స్వీకరించారు. ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా రోజ్‌గార్ మేళాలను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ డిపి పరిహార్, డిప్యూటీ డైరెక్టర్ అనీల్‌దాము, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి, సంబంధిత అధికారులు, సిబ్బంది, రోజ్‌గార్ జాబ్‌మేళాలో ఎంపికై నియామక పత్రాలను అందుకున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని కోట్లయినా తెస్తాం.. షాద్‌నగర్‌ను అభివృద్ధి చేస్తాం

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**షాద్‌నగర్, జనవరి 24, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ఎన్ని కోట్ల నిధులైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మున్సి పాలిటీని అందరి సహకారంతో ఆదర్శవంతంగా తీర్చి దిద్దుకుంటామని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. షాద్ నగర్ పట్టణంలో కనీవిని ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ బ్రహ్మాండంగా జరిగిందన్నారు. రెండు సంవత్స రాల వ్యవధిలో 1350 కోట్ల నిధులు వచ్చాయంటే మామూలు విషయంకాదు అన్నారు. ఏడాదిలోపు అనుకున్న లక్ష్యాన్ని సాధించి షాద్నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేస్తామన్నారు.



## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యాసమితి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కోసం హైదరాబాద్ నెక్లేస్ రోడ్డులో నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 5కేరన్ కార్య క్రమంలో కెపిఆర్ఐటి విద్యార్థులు పాల్గొన్నారు. జిహెచ్ ఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాల విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహిం చారు. కెపిఆర్ఐటి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.



## అంకిత భావంతో సమాజ సేవకు రండి

(మొదటి పేజీ తరువాయి)

అనీల్‌దాములతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈవేదిక భరోసా అని, భవిషత్‌లో ఉద్యోగం కల్పిస్తుందనటానికి ఎలాంటి సందేహం లేదన్నారు. ఉద్యోగ ప్రక్రియలో ఎక్కడ కూడ అవినీతికి తావు లేదని అన్నారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సూచనలు చేస్తూ కేవలం జీతం కోసం కాకుండ దేశం, సమాజసేవకు అంకితభావంతో పనిచేయాలని మంత్రి బండి సంజయ్

## ఎకరానికి బస్తానే

(మొదటి పేజీ తరువాయి)

పంటలు నష్టపోయినట్లు అంచనా. ఈసారి కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ.8 వేలుగా నిర్ణయించింది. కానీ మార్కెట్లో మోడల్ ప్రైస్ 7 వేల రూపాయలకే పరిమితమైంది. కొన్ని సందర్భాలలో ఒక్కో క్వింటాలుకు రూ.8100 నిర్ణయిస్తున్న వ్యాపారులు మిగిలిన బస్తాలను తక్కువ ధరలకే ఖరీదు చేస్తున్నారు. రైతులకు మేలు చేసేందుకు ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో ఎంఎస్‌పీ అమలు చేస్తారు. అయితే, నాణ్యత ఆధారంగా సరకు కొనుగోలు చేస్తారు. ఈసారి మహిళా సంఘాల ఆధ్వర్యంలో తాండూరులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినా రైతులు అమ్మకానికి రావడం లేదు. దాంతో సెంటర్‌ను ఎత్తివేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

## పాడిపశువుల పట్ల శ్రద్ధ వహించాలి

**షాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** పాడిపశువుల పట్ల శ్రద్ధ వహించాలని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి. చంద్రశేఖర్, హైతాబాద్ గ్రామ సర్పంచ్ శాంతమ్మయాదయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని హైతాబాద్లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూగజీవాల పట్ల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాడిపశువులు ఆరోగ్యంగా ఉంటేనే అధిక పాల దిగుబడి వస్తుందన్నాడు. పశువులకు సోకే వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పశు వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ శిబిరంలో 20 పశువులకు గర్భకోశవ్యాధి నివారణ చికిత్సలు, 25 దూగలకు నట్టల నివారణ 30 పశువులకు చూడి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖరెడ్డి, ఉపసర్పంచ్ ఈర్యానాయక్, పాడిరైతులు చంద్రారెడ్డి, జాం గీర్, కృష్ణ, మహేందర్, మహిపాల్రెడ్డి, వార్డు మెంబర్లు రవి, శేఖర్, గోపాల మిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్, గోపాల మిత్రలు. విద్యాసాగర్, లక్ష్మయ్య సిబ్బంది కృష్ణమూర్తి సుధాకర్, గోపిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొడంగల్ రూరల్, జనవరి 24 (ప్రభాతవార్తః** కొడంగల్‌లో 33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు, మెయింటెనెన్స్ పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శనివారం తెలిపారు. కొడంగల్ మండలంలోని కొడంగల్, అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం, కొండారెడ్డిపల్లి, పర్సాపూర్, గుండ్లకుంట, పాత కొడంగల్, చిట్లపల్లి, బుల్కాపూర్, ఐనన్‌పల్లి, ఖాజాఅహ్మద్‌పల్లి, పోచమ్మ తండా, మైసమ్మతండాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## శ్రీశైల దర్శనానికి పాదయాత్రగా బయలుదేరిన శివ భక్తులు

**మోమిన్‌పేట్, జనవరి 24, ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం కోసం పాదయాత్రగా శనివారం సాయంత్రం బయలుదేరారు. ప్రతిఏటా సాంప్రదాయంగా నిర్వహించే ఈ పాదయాత్రను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు ఓం నమఃశివాయ నామస్మరణతో గ్రామ వీధుల్లో శివనామ సంకీర్తనలు చేస్తూ బయలుదేరారు. శివ స్వాములు ప్రత్యేక మాలధారణతో భక్తి భావంతో అడుగులు వేస్తూ పాదయాత్రను ప్రారంభించడం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గ్రామ పెద్దలు, స్థానికులు పాదయాత్రకు బయలుదేరిన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శివుని కృపతో ప్రయాణం సురక్షితంగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు. శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనంతో తమ కోరికలునెరవేరాలని, గ్రామంలో సుఖసంతోషాలు, శాంతి సమృద్ధిగా ఉండాలని భక్తులు కోరారు.

## బిసి సర్పంచులను ఇబ్బంది పెడితే ఊరుకోం

-బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త ః** బిసి సర్పంచ్‌లను రాజకీయంగా ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం వికారాబాద్ బిసి సంఘం జేఏసీ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్లో జిల్లాలోని నూతనంగా గెలుపొందిన బీసీ సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనచారి, మాజీ శాసన మండలి అధ్యక్షులు స్వామిగౌడ్, కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌లు ముఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, నూతనంగా గెలిచిన బిసి సర్పంచ్‌లు నిత్యం ప్రజల్లో ఉండి వారి కష్టాల ు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. సర్పంచ్ పదవీ అనేది చాలా పవర్ ఫుల్ పోస్టు అని, దీనిని ప్రజల సేవలకు వినియోగించుకోవాలని సూచించారు. బిసి సర్పంచ్‌లకు ఏమైన ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## ధర్మాన్ని గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

తన కొట్లాట అని ఎవరిపై రాజకీయ విద్వేషాలు లేవని సంక్షేమం అభివృద్ధి చేయాలని కసి పట్టుదల ప్రజలను చూసి తనలో వచ్చిందని అన్నారు. రెండేళ్లలో 1350 కోట్ల రూపాయలను అభివృద్ధి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. అభివృద్ధికి తాను కంకణ బద్ధుడై ఉన్నానని అన్నారు. గత పాలనలో ఓల్డ్ హైవే రోడ్డుపై వరినట్లు వేసిన ఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈరోజు నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉన్నాయో ప్రజలే చెబుతారని అన్నారు. మొదటి విడతగా మున్సిపాలిటీలో 88 కోట్లు, రెండవ దఫా 18 కోట్లు, మూడవ దశ దాదాపు 25 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. మరో 80 కోట్ల వరకు వీలైతే నిధులు సాధిస్తానని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజలలో ఉన్న వారికి టికెట్లు..పట్టణంలో నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేసిన వారికి ప్రజల్లో గుర్తింపు బాగా ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుందని అన్నారు. టికెట్ల ఎంపికలో తన ప్రమేయం ఏమీ ఉండబోదని అన్నారు. అన్ని వార్డుల్లో కమిటీలు వేశామని అదేవిధంగా ప్రత్యేక సర్వేలు కూడా జరుగుతున్నాయని వాటి ఆధారంగానే ప్రజలు గుర్తించిన నాయకుడికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందని అన్నారు. టికెట్ రానివారు ఎలాంటి బాధపడాల్సిన అవసరం లేదని వారికి పార్టీ పదవులు లేదా ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు త్వరలోనే వరిస్తాయని వాటికి ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సు మేరకు టికెట్లు వరిస్తాయని ఎవరి జోక్యం ప్రమేయం ఉండబోదని అన్నారు.

### భూభారతితో భూమిహక్కులకు పూర్తిభద్రత కలుగుతుంది

: ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** భూభారతితో రైతుల భూమిహక్కులకు పూర్తిభద్రత కలుగుతుందని ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి అనుబంధ గ్రామం పోతిరెడ్డిగూడలో రైతులకు భూసర్వే, రీసర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసర్వే, రీసర్వేద్వారా భూసమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యే విధంగా ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటుందని వివరించారు . మండలం పరిదిలోని చీలాపూర్ గ్రామంలో కూడా భూమిని సర్వేచేయించి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి యాదవరెడ్డి, మండల సర్పం చుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఆత్మాకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సురేందర్, నాయకులు అమర్నాథ్ , చెన్నయ్యగౌడ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## నేడు ఘట్‌కేసర్‌కు ఎంపీ, ఎమ్మెల్యేల రాక

-అంబేద్కర్‌కు 250వ వారం ఎంపి పూలమాల

**ఘట్‌కేసర్, జనవరి 24, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌కు ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేస్తు న్నారని పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ తెలిపారు. ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతివారం జరుగుతున్న అంబేద్కర్ నిత్యపూల మాళ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎంపీ రాజేందర్ పాల్గొంటారని చెప్పారు. అంబేద్కర్ విగ్రహానికి 250వ వారం ఎంపీ పూలమాళ వేసి నివాళులు అర్పిస్తారని అనంతరం ఆయన మాట్లాడుతారని పేర్కొన్నారు . ఘట్‌కేసర్‌లో జరిగే ఘట్టుమైసమ్మ జాతరకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దసంఖ్యలో విచ్చేయనున్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ పోలీసులు సీసీ టివి కెమెరాలు ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## దూకుడు పెంచితేనే నేరస్తుల్లో భయం

(మొదటి పేజీ తరువాయి)

కన్విక్షన్ రేటు పెంచడం ద్వారానే నేరస్తుల్లో భయం కలుగుతుందని, తద్వారా నేరాల ు అదుపు చేయవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజలు తమ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారితో మర్యాదగా ప్రవర్తించి, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, అప్పుడే పోలీస్ వ్యవస్థపై సామా న్యులకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రత విషయంలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. రాత్రి సమయాల్లో గస్తీ మరింత ముమ్మరం చేయాలని, ప్రధాన కూడళ్లతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాల ఏర్పాటు ను ప్రోత్స హించాలని సూచించారు. నేర నివారణలో సీసీ కెమెరాలు మూడవ క న్నులా పనిచేస్తాయని అన్నారు. వాటి నిర్వహణ ను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ పట్ల ప్రజలకు అవగాహన సదస్సు లు నిర్వహించాలని, అపరిచిత లింకులు, కాల్స్ పట్ల ప్రజల ు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాలో అక్రమ మద్యం రవాణా ను పూర్తిగా అరికట్టాలని అధికారుల కు సూచించారు. రాబోయే మునిసిపల్ ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు ముందస్తుగా క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించాలని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి 'బ్లాక్ స్పాట్స్' గుర్తించి, అక్కడ హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ జిల్లా ను నేరరహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.


చెక్కులను అందజేస్తున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ

### నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు వరం కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు

**నందిగామ, జనవరి 24, ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ృ, షాదీ ముబారక్ చెక్కులను శనివారం నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ అందజేశారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ క్యాంప్ కార్యాలయంలో గ్రామానికి చెందిన ఏ సింధు గౌడ్, సహిదా బేగం, అబ్దుల్ సమీనా బేగం లకు కల్యాణ లక్ష్మి ృ,షాదీ ముబారక్ చెక్కులను అందజేసినట్లు సర్పంచ్ కొమ్ము కృష్ణ తెలిపారు. పెళ్లీడుకొచ్చిన నిరుపేద ఆడకూతుళ్ల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి ృ, షాది ముబారక్ చెక్కులు ఓ వరంలా ఆసరాగా నిలుస్తున్నాయని సర్పంచ్ కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్,వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, శివగళ్ల ప్రవీణ్, బొమ్మ గళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, నాయకులు బి జంగయ్య గౌడ్,బొమ్మ గళ్ళ లింగం తదితరులు పాల్గొన్నారు

### జన ప్రభంజన యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


ఎమ్మెల్యేతో కలిసి జన ప్రభంజన యాత్రలో మాజీ ఎంపిపి ఎం శివశంకర్ గౌడ్

**నందిగామ, జనవరి 24, ప్రభాతవార్త:** షాద్నగర్ పట్టణంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ జనప్రభంజన యాత్రకు నందిగామ నుండి భారీ సంఖ్య లో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నంది గామ మండలంలోని స ర్పంచ్‌లు కొమ్ముకృష్ణ, మంకాల శ్రీశైలం, బుగ్గ సాలయ్య, మూడవత్ గబ్రు చౌవాన్, చినంతరగారి మల్లేష్, ఉప సర్పంచులు ఎర్ర వెంకటేష్ గౌడ్, మూడవత్ రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్ , చంద్రపాల్ రెడ్డి,నాయకులు పసుల బుచ్చయ్య, మాజీ సర్పంచులు కావలి కృష్ణ, జెటావత్ రాజు నాయక్,జిల్లెల్ల బాల్ రెడ్డి, జినుగుంట్ల నవీన్ గౌడ్ ,చికుర్తి సుదర్శన్,ప్రభు,సాములయ్య, చిందం నరసింహులు, గడ్డం జంగయ్య, సీతారాం,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాతులావత్ శ్రీను నాయక్ , ఆకుల జ్ఞానేశ్వర్, వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, అగ్గిసూరి,శివగళ్ళ ప్రవీణ్, బొమ్మ గళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, శివగళ్ల సురేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నాయక్ కుటుంబ సభ్యులకు పరామర్శ

**మాడ్గుల, జనవరి24, ప్రభాతవార్త:** మాడ్గులమండలం కుబ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని బావోజీ తండాలో సీనియర్ నాయకులు, ఎస్టి సెల్ మాజీ మండల అధ్యక్షులు హరిలాల్ నాయక్ కుమారుడు శ్రీనాథ్ హఠాన్మరణం చెందడంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఇఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం హరిలాల్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఓదార్చి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కుబ్యతండా సర్పంచ్ అనిల్, జరుపుల తండా సర్పంచ్ లఖ్యానాయక్, బాలు నాయక్, నర్సంపల్లి మాజీ సర్పంచ్ చందు నాయక్, రాజు, జైపాల్, రవీందర్‌తో పాటు తండావాసులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సర్పంచ్ నరసింహులు యాదవ్


పాఠశాలల్లో పనులు పరిశీలిస్తున్న సర్పంచ్

**కుల్కచర్ల,జనవరి 24, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మంచి విద్య అందించాలని సర్పంచ్ నరసింహులు యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జరుగు తున్న పనులనుసర్పంచ్ నరసిం హులు యాదవ్ పరిశీలించారు.పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్నభోజనం (మెనూ) ప్రకారం అందించాలని సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రతేక నిఘా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### చదువుకుంటేనే భవిష్యత్తు బంగారుమయం


విద్యార్థులతో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి, నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 24, ప్రభాత వార్త:** అమ్మనాన్నలు కన్నకలలు నిజం చేయడానికి విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదువాలని మాజీ ఎంపిపి, బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ ప్రతాప సింగారంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ పాఠశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 40 లక్షల నిధులు ఐదేండ్లకుగాను రెండు కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటి వరకు పాఠశాల అభివృద్ధికి కోటీ 20 లక్షల నిధులు మంజూరు ఇచ్చిందని తెలిపారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు, విద్యార్థులచదువుపై పరిస్థితులను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులు చదువుకుంటేనే భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుందని అన్నారు. చదువుకుంటేనే మీ జీవితం బాగుంటదని అన్నారు. చదువే పేదరికం నుండి బయటపడే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంబడి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గొంగళ్ల బాలేశ్ కురుమ, పాఠశాల చైర్మన్ సుజాత, ప్రధానోపాధ్యాయుడు ఎ. రవీందర్, రమేశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజల ఆకాంక్షలను నేరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి


ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేశ్‌లు.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 24,ప్రభాత వార్త:** పేద ప్రజల ఆకాంక్షాలను నేరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ పరిధిలోని నారపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటిని శనివారం కాంగ్రెస్ నాయకులు రిబ్బన్ కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్బంగా పోచారం డివిజన్ కాంగ్రెస్ అధ్య క్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేశ్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏర్ర మాధవిలు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా బీద ప్రజలకు ఇందీరమ్మ ఇండ్లు కేటాయిస్తామని అవసరమైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇంటి స్థలం ఉన్న వారికి బీదవారైతే ఇల్లు మంజూరు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకోవడానికి ఇస్తుందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధికై నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల యూత్ అధ్యక్షుడు వినోద్ కుమార్, ఏర్ర రాజు, బి. మల్లిఖార్జున్‌రెడ్డి,

# ఆడపిల్లలపట్ల వివక్షను విడనాడాలి

-ఎంపిడిఒ కుసుమ మాధురి



జడ్పీజిహెచ్ పాఠశాలలో సన్మానం పొందుతున్న ఎంపిడిఒ కుసుమ మాధురి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు ఎంపిడిఒ కుసుమ మాధురి, ఎంఈఓ పాండు

**ఆమనగల్లు, జనవరి 24, ప్రభాతవార్త:** ఆడపిల్లల పట్ల సమాజంలో ఉన్న వివక్షను విడనాడినప్పుడే అన్ని రంగాలు అభివృద్ధి సాధిస్తాయని, అప్పుడే సమాజం ఆశించినంత వేగంగా పురోగతి సాధిస్తుందని ఆమనగల్లు ఎంపిడిఒ కుసుమ మాధురి అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అనేక మంది మహిళలు విశ్వవ్యాప్త ఖ్యాతితో ఆదర్శంగా నిలిచారని ఆమె వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పాఠశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మీ అధ్యక్షతన జరిగిన బాలికల దినోత్సవానికి ఎంపిడిఓ కుసుమ మాధురి, ఎంఈఓ పాండు, డిప్యూటి తహాశీల్దార్ వినోద్‌లు హాజరైనారు. ఈసందర్బంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆధునిక యుగంలో నేటికి కొంతమంది తల్లిదండ్రులు ఆడపిల్లలను కుటుంబ భారంగా భావిస్తుండడం బాధకరమన్నారు. చరిత్రను తిరిగేస్తే ఎందరో మహిళలు పురుషులతో సమానంగా రాణించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎంపిడిఒ కుసుమ మాధురి అన్నారు. ప్రతి ఆడపిల్లను విధిగా ఉన్నత విద్యనభ్యసించేలా ప్రోత్సహించాలని ఎంఈఓ పాండు అన్నారు. చదువుతో విజ్ఞానం పెంపొందించి అపోహలు పారద్రోలడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం రానున్న పదవతరగతి వార్షిక పరీక్షల పట్ల విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు పుస్తకాలతో కాలక్షేపం చేయాలే తప్ప ఫోన్‌ల వినియోగం మీ భవిష్యత్తును వినాశం, ఆరోగ్య సమస్యలు, సైబర్ క్రైమ్‌లాంటి ఇతర సమస్యలు బారిన పడుతారన్నారు. ఎంపిడిఒ కుసుమ మాధురి తెలిపారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన ఆహారాన్ని ఎంఈఓ పాండు, డిటి వినోద్‌తో కలిసి ఎంపిడిఒ కుసుమ మాధురి పరిశీలించారు. ప్రభుత్వ మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని ప్రతిరోజు తప్పకుండా విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ వెబ్ సర్వీసెస్ సేవలు అభినందనీయం



హైతాబాద్ లో అంగన్వాడీ భవననిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్, అమెజాన్ ప్రతినిధులు

**షాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రజల అవసరాల కోసం ఆమెజాన్ వెబ్ సర్వీసెస్ సేవలు అభినందనీయమని జిల్లా గ్రం థాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచ్ శాంతమ్మయాదయ్య, ఆమోజాన్ కంపెనీ ప్రతినిధులు పార్థసారధి, సురేష్తో కలిసి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల అవసరాల కోసం అమెజాన్ వెబ్సర్వీసు ఎంతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే అంగన్వాడీ భవనానికి భూమిహజ చేసినట్లు తెలిపారు. ప్రచారానికి పోకుండా సమాజాసేవ కోసం కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తున్న అమెజాన్ వెబ్ సర్వైసు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఆమెబాన్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అణుగుణంగా మోళిక వసతులు కల్పించి అభివృద్ధి పరిచేందుకు తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలిపేట్ సర్పంచ్ రాజేందర్ డి. గ్రామస్తులు యాదయ్య, జాంగీర్, శ్రీనివాస్ రెడ్డి, బురాన్, కృష్ణ శేఖర్, పాష, చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింహా, సతీష్, కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.సర్పంచుల సంఘం షాబాద్ మండల అధ్యక్షుడిగా ఈగ ప్రభాకర్ రెడ్డిషాబాద్ మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడిగా అంతారం సర్పంచ్ తగ ప్రభాకరెడ్డి శనివారం ఎన్నికైయ్యారు. మం డలంలోని సర్పంచులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచుల సమస్యల కోసం కృషి చేస్తానన్నారు నన్ను ఏకగ్రీంగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే యాదయ్య జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్లతో పేదలకు భరోసా

ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదనరెడ్డి


చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

**షాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** ఆడపిల్లల పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు పడే కష్టాన్ని కళ్లారా చూసిన సీఎం రేవంత్రెడ్డి నిరుపేదలకు కళ్యాణలక్ష్మీ ృ, షాదీముబారక్తో భరోసా ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 64 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ ృ, షాదీముబారక్ చెక్కులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదనరెడ్డి, సర్దార్నగర్ ఏఎంసీ చైర్మన్ పీసరి సురేందర్రెడ్డి, గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్రెడ్డి నిరుపేదల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉచిత బస్సు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుంతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే మహిళలకు రూ.2500, ఆసరా పెన్షన్ల పెంపు సీఎం రేవంత్రెడ్డి ప్రారంబిస్తారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలోనే బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతారని అన్నారు. అనంతరం చందన్ వెల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని సర్పంచ్ నవనీతస్వామిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అన్వర్, ఎం పిడివో అపర్ణ, డిప్యూటీ తహసీల్దార్ మదు, లీగల్ సెల్ నాయకుడు పీసరి సతీష్ రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, సర్పంచులు సబితగోవర్ధన్ రెడ్డి, లావణ్యచెన్నయ్య, అశోక్, నర్సింహులు, ప్రభాకర్ రెడ్డి, సందీప్ గౌడ్, నవనీతస్వామి, రాజేందర్ రెడ్డి, యాదిరెడ్డి, స్వరూపామహేందర్ గౌడ్, రాజునాయక్, శాంతమ్మయాదయ్య ఏబ్లాక్ అధ్యక్షురాలు అశ్విని, మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, రవీందర్ నాయక్, జంగయ్య ఉపసర్పంచ్ రాహుల్ గుప్తా, నాయకులు సభాష్ రెడ్డి, సూర్యగౌడ్, సంజీవరెడ్డి, మహేష్, కృష్ణారెడ్డి, గౌరీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ తెలంగాణలోనే మొదటి టెస్లా యజమాని శ్రీకాంత్‌రెడ్డి

**చేవెళ్ల, జనవరి 24, ప్రభాతవార్త :** చేవెళ్ల పట్టణానికి చెందిన గుడుపల్లి శ్రీకాంత్ రెడ్డి మొదటి టెస్లా మోడల్ వైలాంగ్ రేంజ్ కారును కొనుగోలు చేసి టెస్లా యాజమానిగా చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా కాళీమందిర్ ఆలయంలో కుటుంబ సభ్యులతో శనివారం కలిసి టెస్లా కారుకు పూజలు నిర్వహించి మాట్లాడారు. తెలంగాణతోపాటు దక్షి ణ భారతదేశంలోనే మొదటి టెస్లా కారు తాను కొనుగోలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనకు వాహనాలపై ఎంతో ప్రేమ ఉంటుందని తెలిపారు. కాలుష్యం అరికట్టేందుకు ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నేటి యువతకు ఈ టెస్లా కారు గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు. లక్ష ్యం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే అనుకున్నది సాధించవచ్చని శ్రీకాంత్రెడ్డి నిరూపించారు. గతంలో హోల్వో ఎక్స్ సీ 40 2022లో తెలంగాణలోనే మొదటి ఈవీ కారు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గరిష్టంగా 650కి. మీ వెళ్తుందన్నారు. వ్యవసాయ కుటుంబంలో నుంచి వచ్చిన తాను టెస్లా కారు కొనుగోలు చేయడం ఆనందంగా ఉందన్నారు. తండ్రి గుడుపల్లి నర్సింహ్మా రెడ్డి సహకారంతో ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు. నూతన ఆవిష్కరణలపై ఆయనకు ఉన్న ఆసక్తి, పట్టుదలను పలువురు అభినందించారు. ఆయనతో పాటు రేగడ ఘనాపూర్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి ఉన్నారు.



పూజలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు

# అవకాశాలను అందిపుచ్చుకోవాలి

-చదువులు-క్రీడల్లో రాణించాలి- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఇఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి

**మాడ్గుల, జనవరి 19,ప్రభాత వార్త:** అవకాశాలు అందిపుచ్చుకొని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఇఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు యువ నాయకులు ప్రవీణ్ సమకూర్చిన టైలు, బెల్టుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్తులో మీరు కూడా ప్రవీణ్‌లా ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేసే కార్యక్రమాల్లో పాల్గొనాలని హితవు పలికారు. దాతల సహాయ సహకారాలతో విద్య, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని తమకు నచ్చిన రంగాల్లో ప్రావీణ్యం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్, ఎస్ఐ నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి ృ తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మంచి నీటి బోరు బావికి మోటర్ బిగింపు

-స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ-హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు


బోరు మోటర్ ను ఆన్ చేస్తున్న సర్పంచ్ కొమ్ము కృష్ణ

**నందిగామ, జనవరి 24, ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో మహిళా సమాఖ్య భవననిర్మాణ ప్రాంగణంలో శనివారం మంచినీటి బోరుమోటర్‌ను సర్పంచ్ కొమ్ముకృష్ణ ప్రారంభించారు. బోరుబావికి మోటర్ బిగించిన అనంతరం సర్పంచ్ స్విచ్ఆన్ చేశారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో మంచినీటి బోరుబావిని త్రవ్వించి మోటర్ బిగించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, అగ్గి మమత సూరి, శివగళ్ళ ప్రవీణ్, శివగళ్ళ సురేష్, బొమ్మగల్ల నర్సింలు, టైలర్ కృష్ణ, మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, బి రామ్ రెడ్డి,సి కృష్ణ గౌడ్, ఎర్రగారి రమేష్, పబ్బతి కరుణాకర్, జిల్లెల్ల మనోజ్ రెడ్డి, పూర్ణం శ్రీకాంత్, ఏకుల గణేష్, కేశమోని రామచంద్రి ,నర్సింలు, శంషుద్దీన్ పాల్గొన్నారు.

### కంటి వైద్యాన్ని నిరక్ష్యం చేయొద్దు

**మాడ్గుల, జనవరి 24,ప్రభాతవార్త:** కంటి వైద్యంపై నిరక్ష ్యం చేయవద్దని ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఈఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మాడ్గుల మండలంలోని ఆర్కపల్లిలో శంకర నేత్రాలయ, డాక్టర్ తుమ్మేటి బాల్‌రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వగ్రామానికి మేలు చేయాలనే ఉద్దేశంతో అమెరికాలో నివసిస్తున్న డా. తుమ్మేటి బాల్ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మేటి బాల్ రెడ్డి భారతి, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి ృ తిరుపతి రెడ్డి, తహసీల్దార్ వినయ్ సాగర్,ఎస్ఐ నాగరాజు, ఎంఈఓ సర్దార్ నాయక్, ఉపసర్పంచ్ రవిందర్, మాజీ సర్పంచ్ హనుమా నాయక్, శిబిరం సమన్వయకర్తలు నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, జైపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి

### గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించండి బాయి గడ్డ ఐలయ్య

**కేశంపేట, జనవరి 24, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని బీజేవైఎం కేశంపేట మండల ఉపాధ్యక్షుడు బాయిగడ్డ ఐలయ్య శనివారం పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డికె అరుణను ఎంపి కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. పాలమూరు జిల్లా కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు బడక శివశంకర్‌తో కలసి ఆమె నివాసంలో భోదునం పల్లి గ్రామా అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు కోసం హైమాస్ట్ లైట్లకు నిధులు కేటాయించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఐలయ్య తెలిపారు.


ఎంపి డికె అరుణకు వినతిపత్రం అందజేస్తున్న బాయి గడ్డ ఐలయ్య ,తదితరులు


పిచ్చి మొక్కలను తీయిస్తున్న సర్పంచ్ వెంకట్

### అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న సర్పంచ్

**కేశంపేట, జనవరి 24, ప్రభాతవార్త :** ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో గ్రామ సర్పంచిగా ఎన్నికై గ్రామ అభివృద్ధిలో భాగంగా శనివారం రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగి ప్రజలకు ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్న లింగం ధన గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకట్ గ్రామ అభివృద్ధికై గ్రామ సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా పని చేస్తున్న సర్పంచ్ వెంకట్‌ను గ్రామస్తులు అభినందించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలంతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్


విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేస్తున్న సర్పంచ్ అరవింద నాయక్, మధుకర్

**యాచారం,జనవరి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు నాణ్యత పాటించాలని మంతన్ గౌరెల్లి సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ తెలిపారు. శనివారం ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన బోధన కోసం ఉపాధ్యాయులు చొరవ చూపాలని, విద్యతోపాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల మనోవికాసంకోసం మరింత మెరుగైన పద్ధతులు పాటించాలని ఉపా ధ్యాయులను కోరారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనవంతుగా పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు తీసుకువచ్చి మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

### జయరాం నాయక్ తాండ గేట్ దగ్గర బస్సు నిలపాలి

డిఎంకు వినతి

**కుల్కచర్ల,జనవరి 24, ప్రభాతవార్త:** జయరాం నాయక్ తాండ గేట్ దగ్గర బస్సు నిలపాలి సర్పంచ్ బోయిని ఆంజిలయ్య అన్నారు. శనివారం పరిగి డిపో మేనజర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిగి, మహబూబ్‌నగర్ ఆర్‌టిసి బస్సులు జయరాం నాయక్ తాండ గేట్ దగ్గర ప్రయాణికులు నిలిచున్న బస్సులు ఆపకుడా ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తున్నరని మోర పేట్టుకున్నారు.ప్రయాణికుల ఇబ్బందులు కలుగ కుండా ప్రజలను సూరక్షితంగా గమ్యం చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ శాస్త్రి, వార్డు సభ్యులు రాఘవేందర్, విష్ణువర్ధన్, నారాయణ రాథోడ్, జాను రిటైర్డ్ ఆర్మీ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





## త్వరలో వెంకిర్యాల బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం: డి. ఇ.

**కొందుర్గు, జనవరి 24, ప్రభాతవార్త:** త్వరలో వెంకిర్యాల వాగుపై వంతెన నిర్మాణం పనులు ప్రారంభమవుతాయని రోడ్లు భవనాల శాఖ షాద్నగర్ డిప్యూటీ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. శనివారం ఆయన మండల పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామాల మధ్యగల వాగు వద్దకు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. వంతెన నిర్మాణం చేయుటకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలోనే కాంట్రాక్టర్ నిర్మాణం పనులను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## భోజనంలో నాణ్యత పాటించండి : తహసిల్దార్ ఆజం అలీ

**కొందుర్గు, జనవరి 24, ప్రభాత వార్త:** విద్యార్థినులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత పాటించాలని తహసిల్దార్ ఆజామల్లి ప్రిన్సిపాల్‌కు సూచించారు. శనివారం నాడు ఆయన మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులకు వెళ్లి విద్యాబోధన జరుగుతున్న పనితీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే వంటశాలకు వెళ్లి భోజనాన్నిరుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. భోజనానికి ఉపయోగిస్తున్న నిత్యావసర వస్తువులను తనిఖీ చేశారు. వంటకు తాజా కూరగాయలను మాత్రమే వాడేలా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిస్సి పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**తలకొండపల్లి, జనవరి24,ప్రభాత వార్త:** చుక్కాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మాజీ జడ్పిటిసి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్సులను శనివారం గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం, ఆమనగల్ ఎఎంసి మాజీ చైర్మన్ ఎన్ శ్రీనివాస్ రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరేశలింగం మాట్లాతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, పంచాయతీ వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు, గుద్దేటి విష్ణు, కాలురి మల్లయ్య, కంఠం శేఖర్, లావణ్యచంద్రకుమార్, గ్రామస్తులు కాలురి కృష్ణ, మల్లయ్య, గుమ్మకొండ మల్లారెడ్డి, కోడిగంటి వెంకటయ్య, కడారీ యాదయ్య, దేశం నరేష్ రెడ్డి, దేశం కరుణాకర్, కడిగే రమేష్ లు పాల్గొన్నారు.




విద్యార్థులకు దుస్తులు పంపిణీచేస్తున్న నాయకులు

## నర్సరీ పరిశీలన

**జిల్లేడు చౌదరి గూడెం, జనవరి 24, ప్రభాతవార్త :** జిల్లేడు చౌదర్ గూడెం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన నర్సరీని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం నర్సరీని ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. మట్టి ప్యాకెట్లు నింపి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వన సేవక్ తదితరులు ఉన్నారు.



## హెల్మెట్ చిన్నదే ప్రాణం పెద్దది

: సిఐ నందీశ్వర్ రెడ్డి

**యాచారం,జనవరి 24, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం



యాచారం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని మహిళా సమైక్య భవనంలో మహిళా సంఘాలలో పనిచేస్తున్న గ్రామ సంఘాల అసిస్టెంట్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ నందిశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై పురుషులే కాకుండా మహిళలు కూడా బాధ్యతగా ఉండాలని కుటుంబ సభ్యులకు అప్పుడప్పుడు అవగాహన కల్పించి వారికి మంచి మాటలతో చెప్పాలని అన్నారు. హెల్మెట్ చిన్నదే ప్రాణం పెద్దదని ప్రతి ఒక్కరు ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో మహిళలు తమ కుటుంబ సభ్యులకు బాధ్యతగా గుర్తుచేసి వారికి హెల్మెట్ అందజేయాలన్నారు. నిరక్ష ్యంల్లో చేస్తే నిండు ప్రాణాలు పోతాయని అందుకు హెల్మెట్ తోనే ప్రమాదాల నివారణ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రాప్తంగా విస్తృతంగా రోడ్డు రవాణా భద్రతపై అవ గాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సాధారణ పౌరులు కూడా భద్రతపై అవగాహన కలిగి బాధ్యతగా వ్యవహరించినప్పుడే రాష్ట్ర పోలీస్ శాఖ సంకల్పం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రియాంక,ఎపిఎం రవీందర్, సిసిలు గణేష్ భాష జయ పద్మశ్రీ స్వరూప, సునీత శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాలి

**మేడ్చల్, జనవరి 24, ప్రభాతవార్త :** నిబంధనలకు అనుగుణంగా బస్సులను నడిపించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూధన్ తెలిపారు. మేడ్చల్ బస్ డిపోలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఆర్టీసీ డ్రైవర్లు జాగ్రత్తగా బస్సులను నడిపించాలని తెలిపారు. అనంతరం ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన మహేందర్, యాదయ్య, ముని రాములును సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో మేనేజర్ పరిమళ, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ సిఐ

# ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణం



జంగారెడ్డిపల్లిలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న నాయకులు

**తలకొండపల్లి, జనవరి 24,ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా జంగారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ భూదేవి సహిత లక్షి ్మ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మొట్టమొదటి సారిగా స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. గ్రామ పెద్దలు నాయకులు అందరూ తోచినంత సహాయం అందజేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలిసి కట్టుగా ఉండి మరింత గొప్పగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తామని గ్రామ యువకులు నాయకులు తెలియజేసారు. కళ్యాణం మహోత్సవంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ అమ్మవారి తరపున ఎన్నం మోహన్ రెడ్డి స్వామి వారి తరపున కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుల మల్లేష్, ఉప సర్పంచ్ ఎన్నం మంజుల వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు శ్రీశైలం,శేఖర్, మనోహర్,రజిత రమేష్,పావని కృష్ణయ్య,లక్ష ్మమ్మ కృష్ణయ్య, మాజీ వార్డ్ నెంబర్ మల్లేష్,యాదయ్య గౌడ్ పెద్దలు తిరుపతి,వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి, రఘురాములు గౌడ్,చెన్నయ్య మరియు చెన్నకేశవ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిళ్ల గ్రామానికి బ్యాంకు మంజూరుకు వినతి

**రంగారెడ్డిఅర్బన్, జనవరి 24,ప్రభాతవార్త:** మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామపంచాయతీలో జాతీయ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగిళ్ల గ్రామంతో పాటు పరిసర గ్రామాలైన ఫిరోజ్‌నగర్, కాట్రగాని తాండ, కొర్రతండా, దొడ్లపహాడ్ తదితర గ్రామాల ప్రజల సౌకర్యార్థం నాగిళ్ల గ్రామానికి బ్యాంకు మంజూరు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్ నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసి, స్థానికంగా బ్యాంకు సదుపాయం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, మహిళలు బ్యాంకింగ్ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీంతో సమయం, ఖర్చు, భద్రత సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రజల అవసరాలను గుర్తించి, నాగిళ్ల గ్రామానికి బ్యాంకు మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్,జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షుడు బరిగెల రాములు, టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురమల్ల చెన్నయ్య, మాజీ వార్డు సభ్యులు పులికంటి మహేష్ పాల్గొన్నారు.



# అరైవ్..అలైవ్ లో కుశాయిగూడ ఎసిపి



పూజలు చేసిన కుశాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి,పాల్గొన్న శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్ఐ సోమిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, తదితరుల దృశ్యం



శామీర్‌పేట పెద్దచెరువు కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన రోడ్డు భద్రత, అరైవ్-అలైవ్ కార్యక్రమంలో ఎసిపి వెంకట్‌రెడ్డి,తదితరులు దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 24, ప్రభాతవార్త:** శామీర్‌పేట పెద్ద చెరువు కట్ట మైసమ్మ అమ్మవారిని కుశాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. శనివారం శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ అమ్మవారిని కుశాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎం. మహేందర్‌యాదవ్, కమిటీ వారు ఎసిపి వెంకట్‌రెడ్డిని, సిఐ శ్రీనాథ్‌ను, ఎస్ఐ సోమిరెడ్డిలను సన్మానించారు. ఆ తరువాత శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట వద్ద జరిగిన రోడ్డు భద్రత మాసోత్సవాలు-అరైవ్..అలైవ్ కార్యక్రమంలో కుశాయిగూడ ఎసిపి వెంకట్‌రెడ్డి పాల్గొని వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. రోడ్డు నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టటానికి వాహనదారులు రోడ్డు భద్రత నియామాలను పాటించాలని సూచించారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండ ఉండటానికి ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. అతివేగంగా వాహనాలు నడపవద్దని, నిర్లక్ష్యంగా వెళ్లవద్దని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్స్ ధరించాలని, కారులు నడిపే వారు సీటు బెల్టులు పెట్టుకోవాలని, రాంగ్‌రూట్‌లో నడపవద్దని, ఫోన్‌లు మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయవద్దని ఆయన సూచించారు. వాహనదారులతో, ప్రజలతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, ఎస్ఐ సోమిరెడ్డి,సిబ్బంది, చెరువు కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, కమిటీ కార్యవర్గం,సభ్యులు, పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోతున్న బాధితులకు చెక్కుల పంపిణీ

-రైతులకు సబ్సీడీపై యంత్రాలు అందజేత

-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



సబ్సీడీపై యంత్రాలను అందజేస్తున్న దృశ్యం



నిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్,జనవరి 24,ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. రోడ్డు విస్తరణలో ఇళ్ళు,వ్యాపార సముదాయాలు కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం పట్టణంలోని కడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడాప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,అదనపు కలెక్టర్ రాజేశ్వరీ చేతులమీదుగా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.108 మంది నిర్వాసితులకు రూ.2.84కోట్ల పరిహారాన్ని అందజేశారు.అనంతరం నియోజక వర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,దుద్యాల నాలుగు మండలాల్లో గల 15 మంది రైతులకు సబ్సీడీపై యంత్రాలు అందజేశారు.ఇందులో 3 రోటవేటర్లు,12 తైవాన్ స్ప్రెయర్లు,3 గడ్డిమోపుల కట్టే యంత్రాలు,ఒకటి విత్తనాలు నాటు వేసే యంత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని,అభివృద్ధిలో కొడంగల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు.ఓ పక్క మురుగుకాల్వల నిర్మాణాలు,మరోపక్క డబుల్ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగు తున్నాయన్నారు.10 సంవత్సరాల అనంతరం మొదటిసారి సబ్సీడిపై యంత్రాలను అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మేన్ రాజేష్‌రెడ్డి,తహశీల్దార్ కాంబాబు,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం,ఎడిఎ శంకర్‌రాథోడ్,మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్,మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్,మాజీ మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు,పిసిసి ప్రతినిధి ఎండీ. యుసుఫ్,కట్కం శివకుమార్‌గుప్త,వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు ,ప్రజాప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలి

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య

**కొడంగల్,జనవరి 24,ప్రభాతవార్త:** విబిజీ రాంజీ బిల్లును వెంటనే రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్దరించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,దుద్యాల,దౌల్తాబాద్ శాఖల సమావేశం పట్టణంలో సిపిం జిల్లా కమిటీ సభ్యులు బుస్స చంద్రయ్య అద్యక్షతన నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజక వర్గంలో వెంటనే ఉపాది. హామీ పనులు ప్రారంభిం చాలని డిమాండ్ చేశారు. రోజుకు కూలీ రూ.600 ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజీ రాంజీ బిల్లు వెంటనే రద్దు చేయాలన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక,రైతాంగ,వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలు అవలంబించాడాన్ని తీవ్రంగా ఖండించారు.కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించుకుంటే ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఈ చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లు తీసుకురావడం దుర్మా ర్గమ్మన్నారు.రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పిస్తు నూతన విత్తన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,రైతాంగానికి రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని,మహిళలకు రూ.2500లతో పాటు 420 హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని అన్నారు.లేని పక్షంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లయ్య,వెంకటయ్య,గుండప్ప,రాములు,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య



బ్యాటింగ్ చేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభిస్తున్న గోలి

## ఓటమిని జయించి గెలుపుకు నాంది పలకాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**ఆమనగల్లు, జనవరి 24, ప్రభాతవార్త:** శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చిన్నారులతోపాటు యువత కూడా క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించాలని ఆయనఆకాంక్షి ంచారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని అయ్యప్పకొండ సమీపంలోని క్రీడామైదానంలో జబ్బు మహేష్ జ్ఞాపకార్థం మిత్రమండలి సభ్యులు చలిచీమల సతీష్, కొమ్ము ప్రసాద్, నాగిళ్ల లక్ష ్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మున్సిపాలిటీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు గోలి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఫైనల్‌కు ముఖ్యఅతిథిగా హాజరైనారు. తుది పోరుకు వచ్చిన రెండు జట్టులను అభినందించి పరిచయం చేసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ చేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఓటమిని జయించి గెలుపుకు నాంది పలకాలని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం గురు శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అడ్వకేట్ దుడ్డు ఆంజనేయులు యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, అంజీ నాయక్, ఒగ్గు మహేష్, వడ్డే రాజు, రంజిత్, సుమన్ నాయక్, పూసల భాస్కర్, జంతుక కిరణ్, విటాయిపల్లి రమేష్, మహేందర్ గౌడ్, గబ్బర్ యాదవ్, గుజ్జరి గోపి, గణేష్, శివ, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్కారాముల పిలుపు



**షాద్‌నగర్, జనవరి 24, ప్రభాతవార్త :** షాద్ నగర్ ,కొత్తూరు పారిశ్రామిక ప్రాంతంలో ఫిబ్రవరి నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చెయ్యాలని విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లులా రద్దు కై ఫిబ్రవరిలో జంగబోయే సర్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం అని ,కార్మికులకు పిలుపు నిచ్చారు.కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4లేబర్ కోడ్‌లు 1.వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామిక వేత్తలు కనీస వేతనాలు ఇవ్వకుండా, తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులు బాటు ఉంది. ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళనలు చేస్తున్నారు. 2. పారిశ్రామిక సంబంధాల కోడ్ అనగా కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టడం 3. సామాజిక భద్రత కోడ్ 2020, అసంఘటిత కార్మికుల ద్వారానే కార్పొరేట్ లాభాలు సంపాదించడం 4. వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్, కార్మికుల కొరకు 4 కోట్ల వలన గతంలో 100మంది కార్మికులు పనిచేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన కోడ్ల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు. యాజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చెయ్యడం, లే అఫ్ చెయ్యడం, సరైన రక్షణ సౌకర్యాలు లేకపోవడం లాంటివి చట్టంలో ఉన్నాయి. వికసిత్ భారత్ జిరామ్ జి" చట్టాన్ని రద్దు చేయాలి: వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం 2005" రూపొందింది. దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు 100 రోజుల పని కల్పించాలి. ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలి. దేశంలో మొత్తం వ్యయంలో 90శాతం కేంద్రం 10శాతం రాష్ట్రాలు భరించాలి. ఈ చట్టం ద్వారా కరువుల్లో, కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరికింది. ఈ కార్యక్రమం కింద 26.56 కోట్ల మంది పని చేస్తున్నారు. అందులో దళితులు 18.63శాతం, గిరిజనులు 17.32శాతం ఉపాధి పొందుతున్నారు. దేశంలో 741 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతున్నది. వెంటనే కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే నూతన చట్టాలను రద్దు చెయ్యాలని లేని పక్షం లో దేశం లోని కార్మిక, కర్షక ఐక్యత తో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. రాజు . సిఐటియూ జిల్లా సహాయా కార్యదర్శి ఎన్.మల్లేష్ , నాట్కో యూనియన్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి. యూనియన్ నాయకులు కిర్య, శ్రీశైలం, శ్రీకాంత్,,హరికుమార్, సతీష్, కోటేశ్వరరావు, గన్యా,రమేష్, సుబ్బారావు, కిషన్ , జయరాజు రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, వెంకట్రావు,మల్లేష్, రామరాజు , కిరణ్, సుబ్బారావు ,ఎల్లప్ప , సుభాష్ రెడ్డి ,అలీ, మధు, రామచందర్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి అర్బన్, జనవరి 24, ప్రభాతవార్త:**



భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలు, మండల కార్యాలయాలు, పోలింగ్ బూత్ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**అవగాహన ర్యాలీలు నిర్వహించాలి.**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు.

ప్రతి కార్యాలయం, పోలింగ్ కేంద్రంలో ఓటర్లతో ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించనున్నారు.

ఇటీవల కొత్తగా ఓటరుగా నమోదైన యువతకు ఈ సందర్భంగా ఓటరు గుర్తింపు కార్డులు అందజేయనున్నారు.

**సీనియర్ ఓటర్లకు సన్మానం...**

ప్రజాస్వామ్య బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ సిటిజన్లను గౌరవపూర్వకంగా సన్మానించనున్నారు.

ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని, ఈ వేడుకల్లో ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కోరారు.